క్లుప్తంగా

'ఉపాధి' గ్రామసభలు

సారంగపూర్: మండలంలోని రవీంద్రనగర్, ఇప్పచెలిమ, పెండల్‌దరి గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందాల ఆధ్వర్యంలో ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహించారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో గ్రామాల్లో చేపట్టిన ఉపాధి పనుల వివరా లను సభలో వెల్లడించారు. ఈసందర్భంగా పనుల వివరా లు, కూలీల హాజరు వివరాలను కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఆడిట్ సభ్యులు రమణ, వీఎస్‌ఏలు, సిబ్బంది, కూలీలు ఉన్నారు.

విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

సోన్: విద్యుత్‌షాక్‌తో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని పాక్‌పట్లలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామంలోని బోడ గంగయ్యకు చెందిన గేదె మేత కోసం వెళ్లి విద్యుత్ సరఫరా అవుతున్న తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ రూ.60 వేల వరకు ఉంటుందని.. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు. ఘటన స్థలాన్ని విద్యుత్, పశువైద్య సిబ్బంది పరిశీలించారు.

గ్రాడ్యుయేషన్ డే


చిన్నారులతో సిబ్బంది

కడెం: మండలంలోని నవాబ్‌పేట్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. పూర్వప్రాథమిక విద్య పూర్తి చేసుకున్న చిన్నారులకు మార్కుల పత్రాలు అందించి అభినందించారు. ఇందులో అంగన్‌వాడీ టీచర్లు ముల్కి సత్తవ్వ, రమ, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

తాలు లేకుండా తేవాలి

కుంటాల: తప్ప, తాలు లేకుండా వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని ఏవో విక్రమ్ సూచించారు. బుధవారం మండలంలోని విఠాపూర్‌లో రైతులకు అవగాహన కల్పించారు. హార్వెస్టర్ బ్లోయర్ ఆ ర్పీఎం వేగం 18 నుంచి 90 వరకు ఉంటేనే తాలు, తప్ప రాకుండా ఉంటుందన్నారు. అనంతరం పొలాలు కోసిన తర్వాత కొయ్యలను తగులబెట్టకుండా కలియదున్నాలని సూచించారు. ఏఈవో గణేశ్, లక్ష్మీరమేశ్, విఠల్‌రావు పాల్గొన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే సాయం

ఖానాపూర్: మండలంలోని రాజూరాలో ఇటీవల మృతి చెందిన కోండ్ర సత్యనారాయణ, నీలబాయి కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే బొజ్జు పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.ఐదు వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. సత్యనారాయణ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఏఎంసీ చైర్మన్ భూమన్న, వైస్ చైర్మన్ మాజిద్, రాజూరా సత్యం, నిమ్యా నాయక్, చిన్నం రవి, రమేశ్, శంకర్ ఉన్నారు.

హెచ్‌ఎంలతో సమావేశం

ముధోల్: ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంఈవో రమణారెడ్డి.. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఐకేపీ ఏపీఎంలకు, ఐకేపీ క్లస్టర్ కోఆర్డినేటర్లకు సమావేశం సమావేశం నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ వచ్చే విద్యాసంవత్సరం ప్రా రంభమయ్యే సమయానికి ఐకేపీ ఆధ్వర్యంలో ఏకరూప దుస్తులు కుట్టించి పాఠశాలలకు అందించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంగ్లంపై పట్టు పెంచుకోవాలి


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సుధాకర్

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆంగ్లభాష దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుధాకర్ మాట్లాడుతూ ఆంగ్లభాషపై పట్టు తెచ్చుకోవడం ద్వారా ఎన్నో విషయాలు తెలుస్తాయన్నారు. ఆంగ్ల విభాగం అ ధిపతి సుభాష్ మాట్లాడుతూ షేక్స్పియర్ తన సాహిత్యం ద్వారా మానవీయ విలువల్ని ప్రబోధించారని గుర్తు చేశారు. ఇందులో వైస్ ప్రిన్సిపాల్ గంగాధర్, అధ్యాపకులు రజిత, సూర్యసాగర్, జాకీర్ హుస్సేన్, హేమలత, శ్రీనివాస్, రమేశ్, అర్చన, శ్రీహరి, ఆఫ్రిన్ సుల్తానా పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థికి సాయం

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో చదివిన పూర్వవిద్యార్థి జి.సాయిప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పాఠశాల ప్రస్తుత విద్యార్థులు రూ.11వేలను జమ చే శారు. బుధవారం ఇన్‌చార్జీ ఎస్సై శ్రావణి చే తుల మీదుగా హెచ్‌ఎం నరేందర్‌రావుకు ఆర్థిక సాయం అందజేశారు. అంతకుముందు పాఠశాలలో సీసీ కెమెరాలను ఎస్సై పరిశీలించారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన 6 నుంచి 9 తరగతులకు చెందిన 11 మంది విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఎస్సై సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్తంభం పడేదాకా పట్టించుకోరా.?


పీచర సమీపంలోని పొలంలో వంగిన స్తంభం

లక్ష్మణచాంద: మండలంలోని పీచర నుంచి లక్ష్మణచాంద వెళ్లే మార్గంలో వరి పొలాల్లో విద్యుత్ స్తంభాలు ఒకపక్కకు వంగి ప్రమాదకరంగా ఉన్నాయి. వరికోతల సమయం కావడంతో ఎప్పుడు ఏయే ప్రమాదం జరుగుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ అధికారులు.. వంగిన స్తంభాలను సరిచేయాలని వేడుకుంటున్నారు.

వారంలో ఒక్కరోజే విధులా..?

కుంటాల: మండలంలోని కల్లూరు పశువైద్యశాలలో వారంలో ఒక్క రోజు మాత్రమే సేవలు అందుతున్నాయి. అటెండర్ భూమన్న వస్తున్నా .. వైద్యుడు రాక ఇలా తాళం వేసి ఉంటుంది. ఇక్కడ పని చేసే జేవీవో(జూనియర్ వెటర్నరీ ఆఫీసర్) శశిధర్ సెలవులో ఉన్నాడు. దీనికి ఇన్‌చార్జిగా ఉన్న భైంసా పశువైద్యాధికారి విఠల్ కల్లూరుకు రాకపోవడంతో మూగజీవాలకు వైద్యం అందడం లేదని పోషకులు పేర్కొంటున్నారు.


పశువైద్యశాల ఎదుట వేచిచూస్తున్న అటెండర్ భూమన్న

వైభవంగా రాధాకృష్ణుల కల్యాణం



సారంగపూర్: మండలంలోని చించోలి(బి) గ్రామ రాధాకృష్ణ ఆలయం 24వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రాధాకృష్ణుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ కల్యాణం జరిపి రాధాకృష్ణుల ఉత్సవమూర్తులతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు చాట్ల గంగాధర్, ఆయిట్ల నర్సయ్య, చాట్ల నర్సయ్య, గంగాధర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

దళారులకు విక్రయించి నష్టపోవద్దు

- ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్
- గ్రామాల్లో వరిధాన్యం, జొన్నల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కుంటాల: రైతులు తమ పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని అంబకంటి, అందాకూర్ గ్రామాలలో మార్క్‌ఫెడ్ సౌజన్యంతో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి, జొన్నల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. తేమశాతం బట్టి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, మాజీ ఎంపీపీలు అప్క గజ్జారాం, అరుణ రమణారావు, సీఈవో మురళీ, వెంగల్‌రావు, సాగర్‌రావు, శేఖర్ రావు, డైరెక్టర్ సురేశ్, సుధాకర్, మోతన్న, కల్యాణ్ గజేందర్, పురుషోత్తం, డాక్టర్ శ్రీనివాస్, ఏఈవోలు గణేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

లోకేశ్వరం: తప్ప, తాలు లేకుండా రైతులు తమ పంటను తీసుకొచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని మన్మద్, లోకేశ్వరం, ధర్మోర, వట్టోలి తదితర


లోకేశ్వరంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మన్మద్‌లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 'ఏ'గ్రేడ్ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2320, 'బి'గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2300, సన్నాలకు అదనంగా బోనస్ రూ.500ను రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. జొన్నలకు క్వింటాల్‌కు మద్దతు ధర రూ.3375గా ఉందని వివరించారు. కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, రాజేశ్‌బాబు, నారాయణ్‌రెడ్డి, సాయన్న, జయసాగర్‌రావు, శ్రీధర్, బద్దం గంగారెడ్డి, ఏపీఎం మల్లేశ్, ఏవో గిరిరాజ్, సీసీలు సుకుమార్, రాజేశ్వర్, మహేందర్ తదితరులు ఉన్నారు.

ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకోండి

లోకేశ్వరం: ఒక విషయంపై ఏకాగ్రత నిలపడంలో ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పశువుల ఆస్పత్రి పక్కన ఎరుకల(కుర్రు) సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏకలవ్యుడి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. నివాస స్థలం ఉన్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జయసాగర్‌రావు, శ్రీధర్, మంద భాస్కర్, కదం శ్రీనివాస్, ఎరుకల(కుర్రు) సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి రాములు, ప్రధాన కార్యదర్శి గోపాల్, సురేశ్, గంగారాం తదితరులున్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి, జొన్నల కొనుగోలు కేంద్రాలను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ బుధవారం సాయంత్రం ప్రారంభించారు. కుంటాల పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, రమణరావు, చెన్న మహేశ్, వినోద్‌రెడ్డి, ఏఈఓ గణేశ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో సమస్యలు పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్: ఖానాపూర్ పట్టణ పరిధిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. బుధవారం పట్టణంలోని డబుల్ బెడ్‌రూం కాలనీలో ఇటీవల నీటి ఎద్దడిని తీర్చేందుకు ఎమ్మెల్యే నూతనంగా బోరును ప్రారంభించారు. ఏవైనా సమస్యలుంటే నేరుగా తనను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కాలనీవాసులు, నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భూషన్, వైస్ చైర్మన్ భూమన్న, మాజిద్, మున్సిపల్ మాజీ చైర్మన్లు చిన్నం సత్యం, అంకం రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షుడు దయానంద్, నిమ్మల రమేశ్ తదితరులు ఉన్నారు.

చట్టంతో రైతులకు మేలు

కడెం: భూభారతి చట్టంతో రైతులకెంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. బుధవారం మండలంలోని ధర్మాజీపేట్ గ్రామంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గతంలో ధరణితో రైతులు ఇబ్బందులు పడ్డారని.. భూభారతి చట్టంతో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. అనంతరం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఇందులో ఏఎంసీ చైర్మన్ పడిగెల భూషణ్, తహసీల్దార్ ఆర్.ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, పీఏసీఎస్ చైర్‌పర్సన్ రామడుగు శైలజరమేశ్‌రావు, కాంగ్రెస్ నాయకులు సతీశ్‌రెడ్డి, శంకర్, సలీం, లచ్చన్న, భూమేశ్, ఆర్‌ఐ శారద, ఏవో దినేశ్, సీఈవో రాజేందర్ తదితరులు ఉన్నారు.


ఖానాపూర్‌లో బోరు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, నాయకులు

సమ్మర్‌క్యాంపులు సద్వినియోగం చేసుకోండి

మామడ: వేసవి సెలవుల్లో ప్రతి మండలంలోని కాంప్లెక్స్ పాఠశాలల్లో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్‌లు నిర్వహిస్తామని.. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డీఈవో రామారావు సూచించారు. బుధవారం మండలంలోని కొరిటికల్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో వార్షికోత్సవం, పోషకుల సమావేశం నిర్వహించగా డీఈవో హాజరై మాట్లాడారు. పీఎం శ్రీ పథకంలో భాగంగా ఫీల్డ్‌ట్రిప్, యోగా, సైన్స్‌ఫెయిర్, ఏక్‌భారత్ శ్రేష్టభారత్ వంటి కార్యక్రమాలను నిర్వహించుకునే అవకాశం కలిగిందన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులకు ప్రగతి నివేదికలు అందజేశారు. కల్లూరు కేజీబీవీలో విద్యార్థులు సందడి చేశారు.

సోన్: మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ప్రగతి పత్రాలు పంపిణీ చేశారు. కడ్తాల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవంలో ఎంఈఓ తాడిశెట్టి పరమేశ్వర్ పాల్గొని మాట్లాడారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం రమేశ్‌బాబు, మంగమ్మ, రాధజ్యోతి, విజయవాణి తదితరులు పాల్గొన్నారు.

కుభీర్: మండలకేంద్రంలోని కస్తూరిబాలో వార్షికోత్సవం నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్ వాణి, తహసీల్దార్ రామ్‌చందర్, ఎస్సై పి.రవీందర్, ఎంఈవో విజయ్‌కుమార్ ఉన్నారు.

కడెం: మండలంలోని లింగాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోషకులతో సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎం వెంకటరమణ విద్యార్థులకు ప్రాగ్రెస్‌కార్డులు అందించారు. ఆరో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుడు వాల్గొట్ కిషన్ నీటిసీసాలు, పరీక్ష ప్యాడ్లు అందజేశారు.

లక్ష్మణచాంద: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పోషకులతో హెచ్‌ఎంల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రాగ్రెస్‌కార్డులు అందించారు.


మామడ : కొరిటికల్‌లో జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో డీఈవో రామారావు


సోన్: కడ్తాల్ ప్రాథమిక పాఠశాలలో..


కుభీర్‌లో బహుమతి అందిస్తున్న ప్రిన్సిపాల్ వాణి

కథల పుస్తకాలు చదవాలి


ఎల్విలో మాట్లాడుతున్న ఎంఈవో నరేందర్

తానూరు: వేసవి సెలవుల్లో విద్యార్థులు సెల్ ఫోన్‌కు దూరం ఉండి కథల పుస్తకాలు చదువుతూ, ఆటపాటలతో కాలక్షేపం చేయాలని ఎంఈవో నరేందర్ అన్నారు. మండలంలోని పాఠశాలల్లో పోషకుల సమావేశం నిర్వహించారు. ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంఈవో విద్యార్థులకు ప్రగతికార్డులు అందజేశారు. శంకర్, భూమన్నయాదవ్, మాధవ్‌రావ్, సుదర్శన్, రజనీకాంత్ తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: విద్యార్థులను సర్కారు బడికే పంపాలని హెచ్‌ఎం రాజేశ్వర్ అన్నారు. బుధవారం మండలంలోని రాజూర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముత్తగౌడ్, పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సరస్వతి, పోతన్న, ప్రవీణ్, కలీం ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని పేండ్‌పెల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు హెచ్‌ఎం అమృతం బ్యాగులను పంపిణీ చేశారు. విద్యార్థుల పోషకులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రగతి పత్రాలను అందించారు. గురుకులంలో సీట్లు పొందిన 14 మంది విద్యార్థులను సన్మానించారు. అనంతరం హెచ్‌ఎం రూ.10వేలతో విద్యార్థులకు బ్యాగులను అందించారు. గోపాల్, శ్రీనివాస్ ఉన్నారు.

సారంగపూర్: మండలంలోని సాయినగర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు వాణి, సృజన ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. గురుకులంలో సీట్లు పొందిన జాదవ్ కీర్తి, రాథోడ్ నీరజ్‌నాయక్‌ను అభినందించారు. రిటైర్డ్ హెచ్‌ఎం మంగీలాల్, వీడీసీ సభ్యులు, జాలోత్ నిషా, గజేందర్, ప్రకాశ్‌నాయక్, జుక్యానాయక్, నెహ్రూలాల్, నానక్‌సింగ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పెట్రోలింగ్ విధుల్లో మహిళా కానిస్టేబుళ్లు

లక్ష్మణచాంద: పోలీస్ అక్క మీ కోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పొట్టపెల్లి సమీపంలో బుధవారం మహిళా కానిస్టేబుళ్లు పల్లవి, నిశిత వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం లక్ష్మణచాంద పెట్రోల్‌బంక్ సమీపంలో వాహనదారులకు నిబంధనలపై అవగాహన కల్పించారు.

కుంటాల: మండలంలోని అందాకూర్‌లో, కల్లూరు 61వ జాతీయ రహదారిపై మహిళా కానిస్టేబుళ్లు బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించి.. ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సవిత, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

ప్రింటర్ అందజేత

లక్ష్మణచాంద: పీఎంశ్రీ పథకంలో భాగంగా మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వార్షిక పరీక్షల్లో ప్రతి తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇటీవల జూనియర్ లెక్చరర్‌గా పదోన్నతి పొందిన అనిల్‌కుమార్ పాఠశాలకు ప్రింటర్‌ను విరాళంగా అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజునాయక్, నిర్మల్ వ్యవసాయ కమిటీ వైస్‌చైర్మన్ ఈటెల శ్రీనివాస్, రాంరెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు రాజేశ్వర్, రాజుద్దీన్, రాజారెడ్డి, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


హెచ్‌ఎంకు ప్రింటర్ అందిస్తున్న దాత

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి


భైంసాలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు


ముధోల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

భైంసాటౌన్: కశ్మీర్‌లో పహల్గావ్‌లో దాడి చేసిన ఉగ్రవాదులను శిక్షించాలని పలువురు డిమాండ్ చేశారు. హిందూవాహిని మహిళా శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. శివాజీచౌక్‌లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. మృతి చెందిన వారికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. హిందూవాహిని, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఖానాపూర్: ఉగ్రవాదులపై కేంద్రప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ భుక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. మృతి చెందిన వారికి సంతాపం తెలిపారు.

కడెం: కశ్మీర్‌లో ఉగ్రదాడికి నిరసనగా కడెంలో అంబేద్కర్ చౌక్ నుంచి తెలంగాణతల్లి చౌక్ వరకు, మండలంలోని లింగాపూర్‌లో గ్రామస్తులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, రమణారెడ్డి, బుర్రసాయి, రాజేశ్, రెంటం రాజేశ్వర్, తదితరులున్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రదాడి అమానవీయమని.. మతోన్మాద చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాలని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు అంజుకుమార్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దాడిని ఖండించడంతోపాటు మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

సోన్: ఇటీవల దుబాయ్‌లో పాకిస్తాన్ జాతీయుడు చేతిలో హత్యకు గురైన సోన్‌లోని అష్టపు ప్రేమ్‌సాగర్ ఇంటి నుంచి బస్టాండ్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

కుంటాల: కుంటాల బస్టాండ్ ప్రాంతంలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. గ్రామస్తులు ఉన్నారు.

ముధోల్: ఉగ్రదాడిలో టూరిస్టుల ఆత్మకు శాంతి చేకూరాలని బుధవారం రాత్రి మండల కేంద్రం ముధోల్‌లో గ్రామ యువకులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన అనంతరం సంతాపం ప్రకటించారు.

నర్సాపూర్(జి): పర్యాటకుల ఆత్మశాంతి కోసం మండల కేంద్రంలో పలువురు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. బోయవాడ హనుమాన్ ఆలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.

మురుగు కాలువలో పడి యువకుడి మృతి

నర్సాపూర్ (జి): మండలంలోని కుస్లి గ్రామంలో మద్యం మత్తులో మురుగు కాలువలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై సాయికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన డుకారే రాహుల్ (38) తన భార్య ద్రుపదతో కలిసి మండలంలోని కుస్లి గ్రామానికి బతుకుదెరువు కోసం వచ్చాడు. వారు కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. రాహుల్ మద్యానికి బానిసయ్యాడు. మంగళవారం రాత్రి తన భార్య వద్ద మద్యం తాగడానికి డబ్బులు తీసుకుని బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. బుధవారం ఉదయం రాహుల్ మురుగు కాలువలో పడి మృతి చెందడం గమనించిన ఒక వ్యక్తి ద్రుపదకు సమాచారం అందజేశాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

భూభారతి చట్టంపై అవగాహన

లోకేశ్వరం: భూసమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందని తహసీల్దార్ మోతీరాం అన్నారు. బుధవారం మండలంలోని హవర్గ, మన్మద్ గ్రామాల్లో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూసమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో గిరిరాజ్, ఏఈవో మౌనిక తదితరులు ఉన్నారు.

కుంటాల: భూభారతి చట్టంతో రైతుల భూసమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ కమల్ సింగ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని లింబా(కె) గ్రామంలో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ఆర్‌ఐలు అడెల్లు, రాజేశ్వర్, కార్యదర్శి గంగాప్రసాద్, డైరెక్టర్ గోనె గజ్జారాం, ఆనంద్‌రావు పటేల్ రైతులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని అంజనీతాండ, చాక్‌పల్లి గ్రామాలలో బుధవారం భూభారతి చట్టంపై తహసీల్దార్ సోమ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సుమలత, సీనియర్ అసిస్టెంట్ పుష్పలత, జూనియర్ అసిస్టెంట్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఈరోజు

సన్మానం

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అధిక మొత్తంలో ఎల్‌ఆర్‌ఎస్ రు సుం చెల్లించిన ఐదుగురు వ్యక్తులను గుర్తించి కలెక్టరేట్‌లో గురువారం మధ్యాహ్నం సన్మానించనున్నట్లు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 6,277 మంది ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులు క్ర మబద్ధీకరణకు రుసుం చెల్లించారని పేర్కొన్నారు.

'ఆప్' కార్యకర్తల సమావేశం

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఈనెల 24న ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ శ్రేణులు హాజరవాలని కోరారు.

కొనుగోళ్లు ప్రారంభం

తానూరు: మండలకేంద్రంలోని డాంగపల్లి వ్యవసాయ గోదాంలో గురువారం జొన్నల కొనుగోలు కేంద్రం ఎమ్మెల్యే రామారావ్ పటేల్ ప్రారంభించనున్నట్లు పీఏసీఎస్ సీఈవో భుమన్న తెలిపారు. డైరెక్టర్‌లు, నాయకులు రావాలని కోరారు.

పరామర్శ

నిర్మల్‌చైన్‌గేట్: మామడ మండలం దిమ్మదుర్తికి చెందిన మాజీ సర్పంచ్ గంగన్న సతీమణి అనసూయ తునికాకు సేకరణకు వెళ్లి గాయపడింది. నిర్మల్ ప్రైవేట్ ఆ సుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను డీ సీసీ అధ్యక్షులు శ్రీహరిరావు పరామర్శించారు.